నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 20 మే 2024 9 పేజీలు



# కల్లాల్లో (క)న్నీరు !





## - అకాల వర్షాలతో రైతుల ఆందోళన

**సూర్య పెద్దపల్లి రూరల్**

అందరికి అన్నం పెట్టే రైతులు అల్లాడిపోతున్నారు. కడుపు నిండా తిండి లేదు కంటి మీద కునుకు లేకుండా పోయింది . సమస్యల సుడిగుండంలో ఆరుగాలం పండించిన పంట అమ్ముకోకుండా, అకాల వర్షం నుండి కాపాడుకోకుండా అయోమయంలో పడుతున్నారు. కల్లాల్లోనే కన్నీరు పెట్టుకున్న రైతులను పట్టించు కొనేవారు లేరు. పండించిన ధాన్యం కు ప్రాధాన్యత లేకుండా పోయింది. దళారులను నమ్మి మోసపోవద్దు అని ప్రభుత్వం ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కేంద్రాల్లోని మద్దతు లభిస్తోందని అధికారులు ప్రజా ప్రతినిధులు చెప్పిన మాటలకు పొంతన లేకుండా పోయింది. కొనుగోలు కేంద్రాల్లోనే నెలల తరబడి వేచి చూడవలసి వస్తుంది. ఒకపక్క వర్షాలు రైతులను కలవరపెడుతోంది. కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా టార్పాలిన్లు లేకపోవడంతో కిరాయి లను తేవలసి వస్తుంది . వీటికి రోజుకు ఒక్కొక్క పరదా కు 20 రూపాయల చొప్పున చెల్లించాల్సి వస్తుంది. అంటే ఒక్కొక్క రైతు ఐదు నుంచి ఆరు ఏడు పరదలు తెచ్చుకోవాల్సి వస్తుంది .అంటే రోజుకు వంద రూపాయల చొప్పున ఖర్చు (మిగతా 2లో)

# కబ్జా కోరల్లో తక్కల్లపల్లి లస్మకుంట ....

● కుంట కబ్జాకు గురికాకుండా చూడాలని మత్స్యకారుల వినతి

సూర్య మల్యాల 2లో...




# లారీ మినీ ట్రక్కు ఢీ

● డ్రైవర్ మృతి ● నుజ్జు నుజ్జు అయిన మినీ ట్రక్కు
● క్యాబిన్ లోనే ఇరుక్కున్న డ్రైవర్ డెడ్ బాడీ
● భారీగా ట్రాఫిక్ జామ్





**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు హైవే బ్రిడ్జిపై ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల నుండి కరీంనగర్ వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న మినీ ట్రక్కును ఢీకొనడంతో ట్రక్కు డ్రైవర్ రాజేశ్వర్ రెడ్డి సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. డ్రైవర్ డెడ్ బాడీ ట్రక్ క్యాబిన్లు ఇరుక్కుపోవడంతో బయటకు తీయడానికి రెండు గంటలకు పైగా సమయం పట్టింది. మధ్యాహ్నం 11 గంటల (మిగతా 2లో)

# కల్లాల్లో (క)న్నీరు !

**(మొదటి పేజి తరువాయి)**

అవుతుంది. వీటికి తోడు మిల్లర్లు రైతులకు పెద్ద సమస్యగా మారారు. ఈ సారి తరుగు లేకున్నా వర్షాలతో తడిస్తే తేమ పేరుతో కట్ చేస్తారని ఆందోళన చెందుతున్నారు .

**లారీల కొరత....**

లారీల ల కొరత కారణంగా తేమ శాతం ఉన్న కొనుగోలు జరగటం లేదు. వర్షాల కు ఎన్ని టార్పాలిన్ కవర్లు కప్పిన తడుస్తున్నాయి. దీనితో కొన్ని చోట్ల ధాన్యం మొలకెత్తి నల్లబారుతున్నాయి. దీనిపై అధికారులు గాని ప్రజాప్రతినిధులు గాని ఎవరికీ విన్నవించిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు. క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు కళ్ళకు కట్టినట్టు కనిపిస్తున్నా అధికారుల్లో ప్రజా ప్రతినిధులు చలనం కలగడం లేదు. ఇది ఏమిటి అని రైతులు ప్రశ్నిస్తే ఇష్టమైతే అమ్ము లేదంటే తీసుకువెళ్లాలని కరాఖండిగా మిల్లర్లు చెబుతున్నారు. పెద్దపల్లి మండలం లోని అప్పన పేట సహకార సొసైటీ , పెద్దపల్లి సహకార సొసైటీ ఆధ్వర్యంలో గ్రామాల్లో కేంద్రాలు ప్రారంభించి రోజులు గడుస్తున్నా గాని ముందుకు సాగకపోవడం తో ప్రజల్లో వ్యతిరేకత ఎదురవుతోంది. అన్నం పెట్టే రైతు పై ఇంత కక్ష అని పలువురు ప్రశ్నిస్తున్నారు.



## వర్షానికి ఇబ్బందులు పడుతున్నాం.....



ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు . తేమ శాతం వచ్చిన లారీలు రాకపోవడం, ఒక దిక్కు వర్షాల తో సతమతమౌతున్న. ప్రజాప్రతినిధులు ,అధికారులు చొరవ చూపి తూకం వేయాలని కోరారు.

– మెట్టు రాజేందర్ కొత్తపల్లి గ్రామ రైతు.

# కబ్జా కోరల్లో తక్కల్లపల్లి లస్సుకుంట

## కుంట కబ్జాకు గురికాకుండా చూడాలని మత్స్యకారుల వినతి



**సూర్య మల్యాల**

లస్సుకుంట ప్రాణకోటికి జీవనాధారం..కుంట పైనే రైతులు ఆధారపడి వ్యవసాయం చేస్తుంటారు.. మత్స్యకారులు చేపల వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తుంటారు. బ్రతకడానికి లస్సు కుంట పైనే ఆధారపడినప్పుడు ఆ కుంట భూమిని కొందరు కబ్జా చేస్తున్న వైనంపై సూర్య ప్రత్యేక కథనం.. వివరాలలోకి వెళితే జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్కల్లపల్లి గ్రామంలోని లస్సు కుంటను ఆనుకొని ఉన్న కొంతమందికబ్జా చేసుకుంటున్నారని ముదిరాజ్ కులస్తులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కుంటలో చేపల వృత్తిని నమ్ముకొనిజీవనం కొనసాగిస్తున్నమత్స్యకారులు ల లస్సుకుంట భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించడంతో లస్సుకుంటలో నీరుఎక్కువగా నిలువ లేకుండా పోతుందనిపై అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో భూ సర్వే అధికారులతో కొలతలు వేయించి చుట్టూ కనీలను పాతారు.మళ్లీ



యధావిధిగా పాతిన కనీలను కొందరు వ్యక్తులు గుట్టు చప్పుడు కాకుండా కనీలను తొలగిస్తూ కుంటలోని భూమిని ఆక్రమించుకుంటున్నారు.దీంతో గ్రామానికి చెందిన మత్స్యకారులు సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.అయినప్పటికీ అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదు. ఇప్పటికైనా భూ సర్వే మళ్ళీ చేపట్టి హద్దులను ఏర్పాటు చేయించి కుంట భూమిని కాపాడాలని మత్స్యకారులు గ్రామస్తులు కోరుతున్నారు.

# ఘనంగా గీతా జ్ఞాన యజ్ఞ ముగింపు ఉత్సవం

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల పట్టణంలో ని త్రిశక్తి దేవాలయం లో ఈనెల ఒకటినుండి గీతా సత్సంగ్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ చీలమంతుల ఛత్రపతి 76వ గీతా జ్ఞాన యజ్ఞ సమాపనోత్సవాన్ని నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జగిత్యాల జిల్లా సంఘచాలక్ డాక్టర్ బీమనాతిని శంకర్, వక్తగా ఉభయ తెలుగు రాష్ట్రాల అఖిలాంధ్ర సాధుపరిషత్ ప్రధాన కార్యదర్శి శ్రీ జగదీశ్వరానంద స్వామి వారు విచ్చేశారు. సంఘచాలక్ డాక్టర్ బీమనాతిని శంకర్ మాట్లాడుతూ శ్రీమద్భగవద్గీత సకల మానవాళికి శ్రీ క్రిష్ణ భగవానుడు అందించిన మహత్తర గ్రంథం అని ప్రపంచంలో లిపి ఉన్న సుమారు 250భాషలలోకి అనువదించిన ఏకైక గ్రంథం భగవద్గీత అని, దీని అధ్యయనం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందనీ హిందూధర్మ పరిరక్షణలో భగవద్గీతకు అత్యంత ప్రాముఖ్యత ఉన్నదనీ, ధార్మిక మార్గదర్శకత్వం చూపిస్తుంది అనీ గీతలోని సందేశాలు ధర్మం, కర్మ, భక్తి, జ్ఞానం వంటి అంశాలపై ఉన్నటువంటి సారాంశం, సిద్ధాంతాలు హిందూ ధర్మానికి ఒక ధార్మిక మార్గదర్శకత్వాన్ని



అందిస్తాయి అని అన్నారు. భగవద్గీత లోని సందేశాలు సమకాలీన సవాళ్లకు పరిష్కారాలను అందిస్తాయి అనీ, జీవితం లో ఏదైనా సంక్లిష్టత ఎదురైనా, భగవద్గీత లోని ఉపదేశాలు మనోధైర్యం మరియు శాంతిని ఇవ్వగలవని అన్నారు.భగవద్గీత హిందూ సాంస్కృతిక పరిరక్షణకు, ప్రజలను ఏకతా సూత్రంలో కట్టిపడేసే సాధనంగా ఉంటుందనీ, భగవద్గీత లోని తత్వాలు మనిషి ఆధ్యాత్మిక ప్రగతికి పాఠశాలల్లో,విద్యర విద్యార్థులకు భగవద్గీతను పాఠ్యాంశంగా పఠించడం ద్వారా వారి మనోపరిపక్వతను పెంపొందించవచ్చుని అన్నారు. శ్రీ జగదీశ్వరానంద స్వామి వరు మాట్లాడుతూ గత పద్దెనిమిది రోజులుగా నేర్చుకున్న భగవద్గీతను తమ నిత్యజీవితంలో అనునయింపజేసుకోవాలనీ ఈగీత ద్వారా నుదుటి గీత మారుతుంది అనీ శ్రీ ఛత్రపతి గారు హిందూ ధర్మ పరిరక్షణలో ఈ భగవద్గీత ద్వారా అందరి హృదయాలలో జ్ఞానజ్యోతి వెలిగిస్తున్నారని కొనియాడారు. ఈ జ్ఞానయజ్ఞంలో పాల్గొన్న పలువురు తమ అభిప్రాయాలు తెలియజేస్తూ వారి తమఅనుభవాలను పంచుకున్నారు. అనంతరం గత పద్దెనిమిది రోజులు భగవద్గీత జ్ఞాన యజ్ఞం శ్రీ ఛత్రపతి గారిని ఘనంగా సనానించారు. గీతా పఠనం, భగన్నామ సంకీర్తనలతో ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం పద్దెనిమిది రోజులు క్లాస్ చేసిన సుమారు 500 మందికి నిర్వాహకులు ప్రశంసా పత్రాలు. భగవద్గీత పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రదానం చేశారు.అనంతరం సుమారు 2000 మందికి నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గీతా సత్సంగ్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్, ఆధ్యాత్మిక సామాజిక వేత్త మంచాల జగన్, త్రిశక్తి దేవాలయం అధ్యక్షులు కట్కం గణేష్ ,గౌరవాధ్యక్షులు కట్ట నారాయణ, అడ్వాల ప్రభాకర్, కోటగిరి పరమేశ్వర్, జనార్ధన, భూమానందం, పవన్, సత్యనారాయణ, శంకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## లారీ మినీ ట్రక్కు ఢీ

**(మొదటి పేజి తరువాయి)**

వరకు పోలీసులు రోడ్డును మూసివేశారు. దీంతో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇరువైపులా సుమారు మూడు కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ స్తంభించిపోయింది. వాహనాలను పూడూరు నుంచి చెప్యాల ఎక్స్ రోడ్డు మీదుగా దొంగల మర్రి వరకు దారి మళ్ళించారు. లారీ డ్రైవర్ పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తుంది

- ధాన్యం కొనుగోలు ని వేగవంతం చేయాలి
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుబింగి వేణు

**సూర్య మల్యాల**



ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు అన్నారు ఆదివారం మల్యాల మండల కేంద్రంలో బిజెపి నాయకులతో కలిసి పాత్రికేయల సమావేశం లో ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో వడ్ల కొనుగోలుకేంద్రంలో రైతులు పోసిన వడ్లు తడిచి ముద్దాయి అన్నారు.రైతులు అరి గోస పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 500 బోనస్ కూడా ఇంతవరకు ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మామిడి చైతన్య బిజెపి మండల అధ్యక్షులు నేరెళ్ల శ్రవణ్ కుమార్ బిజెపి నాయకులు నులిగొండ సురేష్ రాజశేఖర్ ఇట్టిరెడ్డి గోపిరెడ్డి రమ చక్రం గౌడ్ నక్క ఆనంద్ బండారి వేణుగోపాల్ గుర్రం శ్రీధర్ గౌతమ్ రాజు మహేష్ నీలం రవి తదితరులు పాల్గొన్నారు.

## మండల ఫోటో,వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ కెమెరా అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం జరిగాయి.ఈ నూతన కార్యవర్గ ఎన్నికల్లో అధ్యక్షుడు గా తాళ్ల సురేష్,ప్రధానకార్యదర్శి గా గుగ్గిళ్ల రాజు, కోశాధికారిగా రాజేందర్ లు ఎన్నికయ్యారు.ఈ కార్యవర్గం రెండు సంవత్సరాలు పదవి కాలం ఉంటుందని పేర్కొన్నారు.

## తాలు తప్పా పేరుతో రైతులను మోసం చేస్తే ఆందోళన చేస్తాం:

**సూర్య మేడిపలి**



బితాలు తప్పా పేరుతో రైతుల ను మోసంచేస్తే రైతు పక్షాన నిలబడి ఆందోళన చేస్తామని ఆదివారంరోజు మండలంలోని కట్ల కుంట గ్రామం ఐ కే పీ సెంటర్లను సందర్శించి పరిశీ లించిన బీ జె పీ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు అన్నారు.అకాల వర్షాలు కురవడంతో సెంటర్లో కొనుగోళ్లు ఆపారని అన్నారు.ఇది ప్రకృతి వైపరీత్యం కాదు ప్రభుత్వ వైపరీత్యం అని అన్నారు.రైతుకు భరోసా అన్నారు.ఈ రోజు రైతు బ్రతుకును బరబాధ్ చేస్తున్న ప్రభుత్వం అని అన్నారు.15వెలు రైతు భరోసా అన్నారు.పెట్టుబడి సాయం పంతవేసినప్పుడు ఇవ్వాలి కానీ ఇవ్వటంలేదు, 12వేలు రైతు కూలీలకు ఇస్తాం అన్న ప్రభుత్వం ఇవ్వటం లేదు అని దుయ్యబట్టారు.500రూపాయలు అదనంగా ఇస్తాం అని మాట తప్పిన ప్రభుత్వాన్ని రైతులే గద్దె దింపుతారని అన్నారు.ఈ ప్రభుత్వాన్ని రైతులు బరబాద్ చేసే ప్ర భుత్వంగా గుర్తించాలని అన్నారు.

# తడిసిన వడ్లన్నీ కొనాల్సిందే...

**- ఖరీఫ్ రైతు భరోసా ఇప్పుడిస్తే.. యాసంగి రైతు భరోసా ఎప్పుడి స్తారు.. .?**
**- మాజీ బిజెపి జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని , తాలు తరుగు, తేమ పేరిట రైతాంగాన్ని వేధించొద్దని , ఖరీఫ్ రైతు భరోసా సహాయం ఇప్పుడు ఇస్తే , యాసంగి రైతు భరోసా సహాయం ఎప్పుడి స్తారని మాజీ బిజెపి జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు ప్రశ్నించారు. ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటను రైతు కండ్ల ముందే దోచుకుంటున్నారని, తాలు, తరుగు, తేమ తో కొనుగోలు పంటపై కోతలు విధిస్తున్నారని , అలాంటి అంశాలతో సంబంధం లేకుండా వడ్లను కనీస మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తామని మేనిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ నేడు అందుకుభిన్నంగావ్యవహరిస్తుందని ,, రైతులను నిలువు దోపిడీ చేస్తుంటే చోద్యం చూస్తుందని, కాంగ్రెస్ సర్కార్ రైతుల పట్ల కపట ప్రేమ ను ప్రదర్శిస్తుందన్నారు. తాలు, తేమ, తరుగుతో సంబంధం లేకుండా వడ్లన్నీ కోనాలంటే ప్రభుత్వంపై పడుతున్న వందల కోట్ల భారం పడుతుందని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం జంకుతున్నదన్నారు. వందలకోట్ల నిధులకే భయపడే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ అమలు కోసం వేలకోట్ల రూపాయలు ఎక్కడినుండి తీసుకువస్తుందనీ ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీని ఎవరు విశ్వసించే పరిస్థితి లేదన్నారు.డిసెంబర్ కల్లా రైతుకు రెండు లక్షల రుణ మాఫీ వడ్లకు 500 బొనస్ , ఎకరాకు 15 వెలు రైతు భరోసా ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాకమొండి చెయ్యి చూపి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రైతుల ఓట్లు అడిగే హక్కు లేదని దుయ్యబట్టారు.తాలు తరుగు పేరుతో రైతుల కల్లాలవద్ద దోచుకున్న బందిపోటు దొంగల్లా నేడు పరిస్థితులు ఉన్నాయన్నారు. రైతుల సంక్షేమం అభివృద్ధి కోసం కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం గత పదేళ్లుగా కట్టుబడి పని చేసిందన్నారు.రైతులకు వివిధ రకాల ఎరువుల కోసం ఎకరాకు 30 వేల ఎరువుల సబ్సిడీ,ప్రతి రైతుకూ ఆరు వేల కిసాన్ నిదినాణ్యమైన విద్యుత్తు, పంటల కి మద్దతు ధర పదేళ్లలో 50% పెరుగుదల , రామగుండం ఎరువుల కర్మాగారం 6500 కోట్ల తో పునరుద్ధరించిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మాటమీద నిల్చోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను ప్రజలు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే రైతుల కోసం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలను ఎప్పటిలోగా అమలు చేస్తారో సమాధానం చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తే బిజెపి చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దుబాల శ్రీనివాస్,కన్న కృష్ణ బండ రమణారెడ్డి,పవన్, సత్యనారాయణ, కటకం లోకేష్, పర్వతాల మల్లేశం, గుంజేటి శివ, రవి పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులోకి పచ్చి రొట్ట ఎరువులు

**సూర్య,రాయికల్**

రానున్న వానాకాలం సీజన్ గాను వరి పొలాల్లో భూసారం పెంచేందుకు పచ్చిరొట్ట ఎరువులను రైతులు ఉపయోగించాలని రాయికల్ మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాల్లో భూసారం పెంచేందుకు పచ్చిరొట్ట ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని, సంబంధిత ఆగ్రోస్ దుకాణాలలో, రాయికల్,భూపతిపూర్ సింగల్ విండో కార్యాలయాల్లో పచ్చిరొట్ట జీలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని,రైతులకి 60 శాతం సబ్సిడీతో విత్తనాలు అందివ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.ఆసక్తి ఉన్న రైతులు పట్టాదారు పాసుపుస్తకం,ఆధార్ కార్డు జిరాక్స్ ప్రజలతో సంబంధిత దుకాణాల్లో, కార్యాలయంలో సంప్రదించి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.జీలుగు 30 కిలోల బ్యాగు 1118 రూపాయలు అని ఆయన తెలిపారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తక్కల్లపల్లి జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో 2008- 2009 లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో కలిశారు.ఆదివారం ఊరి చివర్లో సమావేశం ఏర్పాటు చేసుకొని తమ చదువుకున్న రోజులను నెమరు వేసుకున్నారు. ఒకరికొకరు తమ వైవాహిక జీవితం గురించి చర్చించుకొని అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో మనాల శివ, నక్క భరత్, ఏలేటి వెంకట్ రెడ్డి, జంగవేణి హరీశ్, మిట్టపల్లి జైపాల్ రెడ్డి, పల్లి అజయ్, జిన్న జీవన్, రవీందర్,గంగాధర్, శివ ప్రసాద్, సంధ్య, మమత, రోజా, జ్యోతి ,వనిత,, కృష్ణవేణి, రజిత, రమ్య, గాయత్రి, లావణ్య తదితరులు ఉన్నారు.

## ప్రకృతి వైఫల్యం కాదు ఇది ప్రభుత్వ వైఫల్యం

**- బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి వికాస్ రావు**

**సూర్య - కథలాపూర్**



ఇది ప్రకృతి వైఫల్యం కాదని,వరి కోనుగోలు లో ప్రభుత్వం పూర్తి వైఫల్యం చెందిందని వేములవాడ బిజెపి నియోజక వర్గ ఇన్చార్జి చెన్నమనేని వికాస్ రావు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వడ్ల కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యం ఉందని వెంటనే వరి కోనుగోలు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరి కోనుగోలు కేంద్రాలలో వడ్లు వర్షాలకు తడిసి మొలకెత్తుతున్నాయని,ప్రభుత్వం కాని, అధికారులు స్పందించడం లేదని దీని వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, వెంటనే ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లేకుంటే బిజెపి ఆద్వర్యంలో ధర్నా, రాస్తారోకో లో చేస్తామని హెచ్చరించారు. రైతుకు 500 బోనస్ ప్రభుత్వం ప్రకటించి ఇవ్వలేదని, రైతులను మోసం చేసి అధికారం లోకి వచ్చిందని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ, బిజెపి నాయకులు రాచమడుగు వేంకటేశ్వర రావు, ముంజ శ్రీనివాస్,ధర్మపురి జలంధర్ , కొౌన్ రెడ్డి జలంధర్, కాషోజి ప్రతాప్, అల్లకొండ నవీన్ గౌడ్, గాంధారి శ్రీనివాస్,బండ రాజం , మంగలి మహేష్ , రాజ ప్రసాద్,మూస్కరి కిషోర్,కల్లూరి నడిపి మల్లేశం, గొల్లపల్లి మల్లయ్య, పడకంటి శ్రీధర్, పాలెపు నరేష్ ,గెల్లి రాజేందర్, తదితరులు ఉన్నారు.

## ఐకేపీ సెంటర్‌ను సందర్శించిన ఎంపీపీ

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని ఐకేపీ సెంటర్ ను రామగిరి ఎంపీపీ ఆరేల్లి దేవక్క కొమురయ్య గౌడ్ పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు.ఐకేపీ సెంటర్ ఇంచార్జ్ మరియు సంబంధిత అధికారులతో మాట్లాడి వర్షం ప్రభావం దృష్టిలో పెట్టుకుని వడ్లను త్వరగా కొనుగోలు చేయాలని, వడ్ల తూకం వేయడానికి హమాలీలు కొరత ఉన్నందున కూలీల సంఖ్య పెంచాలని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, రామగిరి మండల ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అవినాష్ గౌడ్, రామగిరి మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శివ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఐజేయూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని సన్మానించిన మండల బిజెపి నాయకులు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రం లో ఇటీవలే ఇల్లందకుంట ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడి గా ఎన్నుకోబడిన జక్కే బాలరాజుని బీజేపీ ఇల్లందకుంట మండల పార్టీ తరుపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, మండల ప్రధానకార్యదర్శులు బైరెడ్డి రమణారెడ్డి, ఆరెల్లి శ్రీనివాస్,కంకణాల సురేందర్ రెడ్డి, ఉప్పుల శ్రీనివాస్,ఎండీ షఫీ ఖాన్, తడిగోప్పుల రమేష్, బొమ్మడి శ్రీధర్ రెడ్డి, గుత్తికొండ రాంబాబు, కొత్తూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్ బిఆర్ఎస్ నాయకులపై పరువు నష్టం దావా

**-నా రాజకీయ పేరు పరువు ప్రతిష్టలకు భంగం కలిగించారు...వైనాల రాజు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం బిఆర్ఎస్ నాయకులపై కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు రూ.2 కోట్ల పరువు నష్టం దావా వేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామం అభివృద్ధిలో భాగంగా నాకు సంబంధం లేకున్నా నా పేరు మీద లేకున్నా గత పది సంవత్సరాల బిఅర్ ఎస్ పాలనలో పెద్ద చెరువుని పట్టించుకోలేదని, రైతులకు సాగునీరు అందించాలని గొప్ప సంకల్పంతో పెద్ద చెరువులో పూడిక తీత పనులు ప్రారంభించారు. పూడికతీత పనులలో పలు అక్రమాలు జరుగుతున్నాయంటూ స్థానిక కమాన్ పూర్ బిఅర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి ఆరోపించడం జరిగింది. ప్రముఖ దిన పత్రిక లో కథనం ప్రచురించడంతో భావోద్వేగానికి గురైన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు స్పందించి నాకు ఎటువంటి సంబంధం లేదన్నారు. రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వం భావించి అధికారుల, మైనింగ్ అధికారుల పర్యవేక్షణలో పూడిక పనులు జరుగుతున్నాయని, అది జీర్ణించుకొని బిఅర్ఎస్ నాయకులు అక్రమాలు జరుగుతున్నాయంటూ నా రాజకీయ పరువు ప్రతిష్టలకు భంగం కలిగించారని, అందువల్ల స్థానిక బిఅర్ఎస్ నాయకులపై పరువు నష్టం దావా వేయడం జరిగిందన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి...

**- భాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి.**
**- తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**

**సూర్య తిమ్మాపూర్**



వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు.బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా అధ్యక్షులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల గడుస్తున్నా కూడా అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల మండలంలో జరిగిన నష్టంపై ఎటువంటి అంచనాలు కూడా తీసుకోకుండా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కూలిన ఇండ్ల కే కాకుండా పశువుల కొట్టాలకు, రేకుల ఇండ్ల కు కూడా ఆర్థిక సహాయం అందించేలా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని భాధితులకు అండగా ఉండాలని డిమాండ్ చేసారు. అకాల వర్షాల తాకిడికి నష్టపోయిన భాధితుల పక్షాన బీజేపీ భరోసా ఉంటుందని పేర్కొన్నారు. రైతులకు న్యాయం చేసేవరకు పార్టీ పక్షాన డిమాండ్ చేసే కార్యక్రమాలలో భాగంగా సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో కార్యకర్తలు, రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రజల సంక్షేమం కోసం ఆలోచించేది బీజేపీ యే నని అందుకే బండి సంజయ్ రైతుల విషయంలో దృష్టి సారించారని తెలిపారు. ప్రజల పక్షాన పోరాడేది బీజేపీ తప్ప బి ఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కావని అన్నారు.జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కంది రాజేందర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,తొర్తి సంతోష్, పబ్బ తిరుపతి,రామిడి మహేందర్ రెడ్డి, పోరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## పోలంపల్లిలో ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామం లో ఆదివారం రేణుక ఎల్లమ్మ పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు నరసింహులు, బుడిగే కొమురయ్య,డైరెక్టర్లు, ఎంపీటీసీ బండారి రమేష్ కుమార్, శీను,గౌడసంఘం కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

సోమవారం 20 మే 2024 4


# ప్రభుత్వాలు మారినా రైతులకు తప్పని కష్టాలు

**సూర్య మేడిపల్లి**

మండలంలోని కట్ల కుంట గ్రామం శివసాయి ఐ కే పీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లో ఆదివారం రోజు రైతులకు కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు మధ్య వక్విివాదం చోటుచేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లో పోసి నెలరోజులు గడిసినా ధాన్యం పేరుకపోయి ఉండటంతో రైతులు ఆందోళనకు గురివుతున్నారు.తప్ప,తాలు పేరుతో బస్థాకు అదనంగా కోత విధిస్తూ క్వింటాలుకు 5కిలోల తరుగు జోకుతున్నారని వాపోతున్నారు.అకాల వర్షాలు కురవడంతో సెంటర్ నిబంధన ప్రకారం తేమశాతం 17వస్తున్నప్పటికీ వర్ష ప్రభావంతో తేమ శాతం పెరిగిందని మరో రెండు కిలోల అదనంగా కోత విడిస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాళం కష్టపడి పండించిన పంటను సెంటర్ కు తీసుకపోతే రైస్ మిల్లర్లు అధికారులతో కుమ్మక్కై రైతు నోట్లె మట్టి కొడుతున్నారని, మమ్ము లను నిలువెల్లా ముంచినా గత ప్రభుత్వాల నుండి నేటి ప్రభుత్వం వరకు ఎవ్వరూ పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓట్ల సమయంలో రైతులను రాజును చేసి



మాట్లాడతారని,గద్దెనెక్కిన తర్వాత రైతులను పట్టించుకొనే పాలకులు లేరని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి తేమ శాతాన్ని పరిశీలించిన తర్వాతే లారీ లో లోడ్ చేసి రైస్ మిల్లులకు పంపుతారు.కానీ మిల్లులో తేమ శాతం ఎక్కువ వచ్చిందని అధికారులతో,నిర్వాహకులతో కుమ్మక్కై లారీ లను ఆపి అదనపు కోతలు విధిస్తామనిరైతులు కోతలు భరించాలని నిర్వాహకులు తెలుపటంతో ఆందోళన మొదలైంది. నిర్వాహకులు షరతులకు ఒప్పుకున్న రైతుల వరి ధాన్యం మిల్లులకు పంపుతున్నారని,ప్రశ్నించిన రైతుల వరి ధాన్యం మిల్లులకు పంపకుండా ఇబ్బందికి గురిచేస్తున్నారని రైతులు ఏ పి ఎం అశోక్ ను నిలదీస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ కేవలం సెంటర్ల పరిశీలన పేరుతో ఫోటోలు దిగుతున్నదని ఆరోపించారు.సెంటర్లో అమాయక రైతుల శ్రమాదోపిడిని పట్టించుకోని ఏ పి ఎం అశోక్ ను విధులనుంది తప్పించాలని రైతులు కోరుకొంటున్నారు.సెంటర్ లో కాపలా వ్యక్తి లేక వరి ధాన్యం దొంగల పాలు అవుతుంటే కుక్కలు తొడుతున్నాయని నిర్వాహకులు తెలుపటం విడ్డూరంగా ఉంది.ఉప్పులూటీ ఎర్రన్న అనే రైతును వివరణ అడుగగా ధాన్యాన్ని సెంటర్లో పోసి నెల రోజులు కావస్తున్నా పది రోజుల క్రితం తూకం వేసి బస్తాలు చేశారని మిల్లుకు తరలించడం లేదని తెలిపాడు.సిన్న సన్నకారు రైతు నర్సారెడ్డి పండించిన 103బస్తాల ధాన్యాన్ని మిల్లులకు తరలించిన నిర్వాహకులు ఆదివారం ఉదయం రైతుకు ఫోన్ చేసి నాల్గు క్వింటాళ్ల కోత విధిస్తున్నట్లు తెలువటంతో రైతు కన్నీటి పర్యంతం అయ్యాడు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలం

**సూర్య జగిత్యాల**

తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో జిల్లాల అసోసియేషన్ ప్రతినిధులు పెన్షనర్ల వివిధ సమస్యలను శనివారం హైదరాబాద్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి.ఎస్.శాంతి కుమారి , సి.ఎం.ఓ.కార్యదర్శి శేషాద్రి,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ల దృష్టికి తెచ్చినట్లు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఉద్యోగులకు ,పెన్షనర్లకు నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. జూలై తర్వాత మరో డీఏ కూడా కలిస్తే ఐదవుతాయని,అయితే, ప్రభుత్వం తొలుత ఒక డీఏ ఇచ్చేందుకు సానుకూలత వ్యక్తం చేసిందని, ఆర్థిక పరమైన అంశాలు, ఆర్థికేతర అంశాలను పరిశీలించి ఆర్థికేతర అంశాలను వెంటనే పరిష్కరిస్తామని



ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఆర్థిక పరమైన అంశాల్లో పెండింగ్ డీఏలు, మెడి కల్ రీయింబర్స్ మెంట్ బిల్లుల సత్వర పరి ష్కారం,అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహి త వైద్య సేవలు,పీ ఆర్.సి ఆలస్యం అయితే మధ్యంతర భృతి పెంచడం,తదితర పెన్షనర్ల ప్రయోజన అంశాలపై సీ.ఎస్,సీ.ఎం.ఓ.లతో చర్చించామన్నారు. అన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లతామని ,ఉద్యోగులకు, పెన్షనర్లకు ఒక డి.ఏ.ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని చెప్పారన్నారు.అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఈ.హెచ్.ఎస్.అమలు చేయక పోవడంతో పెన్షనర్స్ పలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ఉద్యోగులు, పెన్షనర్లు చందా ఇవ్వడానికి అంగీకరించినందున వెంటనే ఈ.హెచ్.ఎస్.అమలు చేయాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహను కోరామన్నారు సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వి.ప్రకాష్ రావు,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు, సత్యనారాయణ, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి ఎన్.లక్ష్మీ నారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్, మేట్ పల్లి అధ్యక్షుడు గంగాధర్, మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,జిల్లా,మండలాల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి యూత్ సభ్యుల చేయూత

**సూర్యరాయికల్**

మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన మ్యాడారపు అనిల్ కుమార్(22)అనే యువకుడు ఇటీవల కొన్ని రోజుల క్రితం కడెం వెళ్లి వస్తుండగా ప్రమాద వశాత్తు ప్రాణాలు కోల్పోయాడు. కాగ మృతుడికి భార్య,7 నెలల కూతురు ఉన్నారు.వీరి కుటుంబం అనిల్ సంపాదన మీద ఆధారపడి జీవించేవారు.విధి ఆడిన నాటకంలో అనిల్ ప్రాణాలు కోల్పోవడంతో వీరి కుటుంబ జీవనం ఇబ్బందికరంగా మారింది.ఉండటానికి ఇల్లు కూడా లేదు.అద్దె ఇంట్లో ఉంటూ జీవిస్తున్నారు.ఇట్టి విషయం తెలుసుకున్న భూపతిపూర్ గ్రామానికి చెందిన కచేరి కాడ ముచ్చట్లు అనే గ్రూప్



సభ్యులు చలించి మృతుని కుటుంబానికి 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో యువకుడు ఇంటి పెద్ద మృతి చెందడం చాలా బాధాకరం అని,వాహనాలు నడిపే వారు జాగ్రత్తగా నడపాలని,హెల్మెట్ ధరించాలని,మద్యం సేవించి వాహనాలు నడుపకూడదు అని అన్నారు.ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ వారు,దాతలు ఎవరైనా స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని మా గ్రూప్ తరుపున ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేపడతామని సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్నమయ్య సంగీత నృత్య ఉత్సవాలలో హంసిని ప్రతిభ

**సూర్య కొడిమ్యాల**



తాళ్లపాక అన్నమాచార్య 116వ జయంతిని పురస్కరించుకొని తిరుపతి లోని మహతి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన అన్నమయ్య సంగీత నృత్యోత్సవాలలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన కొట్టాల హంసిని రెడ్డి ప్రతిభను కనబరిచింది. చేతిలో దీపాలతో రింగును బ్యాలెన్స్ చేస్తూ బిందెపై హంసిని చేసిన నృత్యం ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. హంసిని నాట్య ప్రతిభను గుర్తించిన నిర్వాహకులు ప్రత్యేక మెమొంటో అందించి అభినందించారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పురస్కారాలలో హంసిని జగిత్యాల జిల్లా బెస్ట్ డాన్సర్ గా అవార్డును పొందింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య వంశీయులు తాళ్లపాక హరినారాయణచార్యులు, తిరుపతి డిప్యూటీ మేయర్, టీటీడీ బోర్డు సభ్యులు, పుర ప్రముఖులు, నృత్య ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లలో జాప్యంపై రైతు ఆగ్రహం

### -దాన్యంపై డీజిల్ పోసి నిప్పు పెట్టడానికి యత్నం

### -అడ్డుకున్న తోటి రైతులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల అర్బన్ మండలం గోపాల్ రావు పేట గ్రామానికి చెందిన అంబటి సందీప్ అనే యువ రైతు ఆదివారం కొనుగోలు కేంద్రంలోని తన ధాన్యంపై డీజిల్ పోసి నిప్పుపెట్టడానికి యత్నించాడు. అక్కడే ఉన్న తోటి రైతులు అడ్డుకుని రైతు నుండి డీజిల్ సీసా తీసుకుని రైతుకు నచ్చజప్పే ప్రయత్నం చేశారు. గత 27 రోజులుగా కొనుగోలు సెంటర్ లో పోసిన ధాన్యం అధికారులు కొనుగోలు చేయడం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా కొనుగోళ్ళు వేగవంతం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

## 10 జీపీఏ సాధించిన అశ్వితకు ఘన సన్మానం

**సూర్య- కోరుట్ల**



కల్లూరు మాడల్ స్కూల్లో పదవ తరగతి చదివి పరీక్ష ఫలితాలలో10 జి పి ఏ సాధించిన కల్ల అశ్వితను పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సినారె కళా భవనంలో ఘనంగా సన్మానించారు. అలాగే సన్మాన ప త్రం, మేమొంటో లను అందజేశారు . ఈ కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అలై డి. బాల గంగాధర శాస్త్రి , ఇంటర్నేషనల్ అడ్వైసర్ అలై కటుకం రాజేంద్ర ప్రసాద్, జగిత్యాల జిల్లా గవర్నర్ అలై కటుకం సురేందర్ , జిల్లా ఉప గవర్నర్ కైలాస నాగేశ్వర్ రావు, క్లబ్ అధ్యక్షులు గోనె శ్రీహరి, సెక్రెటరీ కట్కం మల్లికార్జున్ , జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ పాటిల్ దరందీప్ , జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ బెల్లాల ఎల్లారెడ్డి , కటకం రాజశేఖర్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తుకు అంతరాయం

**సూర్య -కోరుట్ల**

పట్టణంలోని ప్రకాశం రోడ్, చిన్న తోటవాడ, గాంధీ రోడ్, కాలేజీ గ్రౌండ్ ఏరియా, ఐలాపూర్ రోడ్ ,ఐ బి గెస్ట్ హౌస్ రోడ్లలో సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12. 30గంటల వరకు చెట్ల కొమ్మలను తొలగిస్తున్నకారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ట్రాన్స్కో ఏ ఈ సత్యనారాయణ తెలిపారు.



సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

సోమవారం 20 మే 2024




# స్థానిక సంస్థల ఎన్నికల్లో...బీసీల రిజర్వేషన్లు పెంచాలి

## -బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్



**సూర్య, సెంటినరీ కాలనీ**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ ల రిజర్వేషన్లు పెంచాలని పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ డిమాండ్ చేశారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో ఆదివారం బీసీ సంక్షేమ సంఘం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకూడదన్నారు. ముందు బీసీ లెక్కలు తేల్చాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కామారెడ్డి లో నిర్వహించిన సభలో బీసీ డిక్లరేషన్ హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోకూడదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీలకు ఇచ్చిన వాగ్దానాలు అన్నిటినీ సంపూర్ణంగా పరిష్కరించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. జూన్ మాసంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహిస్తామంటూ చెప్పడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని, బీసీలను రాజకీయంగా వేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఈ సమావేశం లో బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## నేటి తరానికి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం స్ఫూర్తిదాయకం

**సూర్య-పెద్దపల్లి టౌన్**



కమ్యూనిస్టు నాయకుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు స్వతంత్ర సమరయోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ పెద్దపల్లి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ జెండా సిపెల్లి రవీందర్ ఆవిష్కరించారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ ఏరియా కార్యదర్శి సీపెల్లి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు జ్యోతి,కల్లెపల్లి అశోక్ లు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ప్రాముఖ్యుడు కుల వ్యవస్థను, పెత్తందారులకు వ్యతిరేకంగా అనునిత్యం ప్రజల కోసం పోరాటాలు చేసిన నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని అన్నారు. పార్లమెంటుకు కూడా సైకిల్ పై వెళ్లిన నిరంబండమైన నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరం పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాల ప్రశాంత్ మొదుంపల్లి శ్రవణ్ కుమ్మరి నవీన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ వృత్తి వెలకట్టలేనిది

**- జనసేన జిల్లా అధ్యక్షుడు కూస సతీష్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, వారి సేవలకు వెలకట్టలేమని ఈద జనసేన జిల్లా అధ్యక్షుడు కూస సతీష్ పేర్కొన్నారు. ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కూస సతీష్ మాట్లాడుతూ తమలాంటి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి తీర్చిదిద్దిన గురువులను సన్మానించుకోవడం సంతోషం అన్నారు. విద్యార్థులు ఎప్పుడు తమ కాళ్ళ మీద నిలబడి వారు బ్రతుకుతూ ఇతరులకు సహాయాన్ని అందించి మంచి ప్రవర్తనతో ఎల్లప్పుడు మెలగాలని నైతిక విలువలను పాటించాలని కోరుకునే వారే గురువులు అని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయులు మాకు మా పూర్వ విద్యార్థి సతీష్ సత్కారం చేయడం ఎంతో సంతోషంగా ఉందని కొనియాడారు. మా శిష్యుడైన కూస సతీష్ ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు చేస్తున్నారని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆవుల తిరుపతి, ఆవుల రాజు, పెండ్లి సుమన్, ఉప్పుల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య ఓదెల**



ఓదెల మండలం కొలనుర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001 – 2002 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు గ్రామ పాఠశాలలో ఆదివారం రోజు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు ,ఆలింగనాల, భావోద్వేగాల, మధ్య నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. సరిగ్గా 22 సంవత్సరాల తర్వాత వారంతా ఒకే వేదికపై కలవడంతో నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యార్థి దశలో జరిగిన మరువలేని మరుపురాని పాత జ్ఞాపకాలతో పాటు ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, మల్లారెడ్డి ,అబ్దుల్ కాలిక్, స్వర్ణలత, పుష్పలీల ,సారయ్య ,రమేష్ అటెండర్ వైకుంఠం, సాంబయ్య లను ఆహ్వానించి ఘనంగా శాలువాలతో సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఒకే చోట కలిసిన వారంతా ఆటపాటలతో మధుర క్షణాలను తమ మొబైల్ ఫోన్లలో బంధించారు. కార్యక్రమంలో కొల్లూరు సురేష్ ,పర్శ శ్రీను, కారెంగల శ్రీను, సుమన్, జెట్టి మధు ,చిట్యాల భాగ్యలక్ష్మి, గొర్రె శ్రీలత, జంగం రజిత, సరిత ,శోభ, చైతన్య , కర్రె స్వప్న ,సుప్రజ, వంశీ, తోట నరేష్ , తుంగాని శ్రీను, తిరుపతి, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఘన సన్మానం

**సూర్య-పెద్దపెల్లి టౌన్**



ఎమ్మెల్యే చింతకుంట విజయ రామరావు ను పెద్దపెల్లి జిల్లా మున్సిపల్ వర్కర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భూషణ వేణి రమేష్ గౌడ్ మున్సిపల్ వర్కర్స్ ఘనంగా సన్మానించారు. వర్కర్స్ సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా సానుకూలంగా స్పందించి మీ సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చించి మీకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## సుందరం ఫౌండేషన్ ఫౌండర్ సంస్థ ద్వారా పేద కుటుంబానికి సహాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దాసరి పల్లెలో పేద కుటుంబానికి చెందిన దాసరి రాజమ్మ, వయసు దాదాపు 55 సంవత్సరాలు ఇటీవల ఎండ దెబ్బ తగిలి మరణించిన విషయం తెలిసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా 25 కేజీల బియ్యం వారి కుటుంబానికి అందజేసి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోగే రమేష్, దాసరి శ్రీధర్, బోగే శేఖర్, బోగే ప్రశాంత్ ,కుటుంబ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట గ్రామవాసి పూదరి ప్రభాకర్‌కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ 0**



ఉస్మానియా యూనివర్సిటీ, వాణిజ్య విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్, మాజీ వైస్ ఛాన్సలర్, సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ కేరళ (CUK), లేట్ ప్రొఫెసర్ హెచ్ వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ జాస్తి రవికుమార్, ప్రొటెం సూపర్‌వైజర్ ల పర్యవేక్షణ లో "ఇవాల్యుయేషన్ ఆఫ్ ఇన్స్టిట్యూషనల్ ఫైనాన్స్ ఫర్ అగ్రికల్చర్ ఇన్ తెలంగాణ స్టేట్ – ఏ స్టడీ ఆఫ్ సెలెక్ట్ డిస్ట్రిక్ట్స్ " అనే అంశం పై చేసిన పరిశోదనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ ఎగ్జామినేషన్ విభాగం వారు ఉమ్మడి కరీంనగర్ ,పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ మండలం ,మంగపేట గ్రామానికి చెందిన పూదరి ప్రభాకర్ కు డాక్టరేట్ ప్రదానం చేశారు.గ్రామీణ , వ్యవసాయ కుటుంబ నేపథ్య కుటుంబానికి చెందిన పూదరి ప్రభాకర్ చిన్న తనం నుండే విద్యలో ప్రతిభ చూపిస్తు ప్రాథమిక విద్య ను మంగపేట ప్రభుత్వం పాఠశాలలో అభ్యసించాడు, కాకతీయ యూనివర్సిటీ నుండి ఉన్నత విద్యలో డబల్ పీజీ ఎంబీఏ ,ఎం కం పూర్తి చేసి, రెండింటి లో %ఖ+జ చీజు% మరియు TS-SET సాధించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ మరియు 12 నేషనల్ ఇంటర్నేషనల్ ఆర్టికల్స్ని ప్రచురణ చేశాడు.ఈ సందర్బంగా యూనివర్సిటీ అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, బందుమిత్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## అందుబాటులోకి పచ్చి రొట్టె ఎరువులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ 0**



కాల్వ శ్రీరాంపూర్ మండల రైతులకు వానాకాలం కు గాను పచ్చి రొట్టె ఎరువులైన జిలుగ విత్తనాలు ప్రస్తుతం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం శ్రీరాంపూర్ లో అందుబాటులో ఉన్నాయని కాల్వ శ్రీరాంపూర్ మండల వ్యవసాయ అధికారి నాగార్జున తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో 167 బస్తాలు ఉన్నాయని మళ్లీ రెండు, మూడు రోజులలో శ్రీరాంపూర్ అగ్రోస్ డీసీఎంఎస్ ,పెగడపల్లి అగ్రోస్ దుకాణాలలో లభిస్తాయన్నారు. ఒక బస్తా పూర్తి ధర 2790 రూపాయలని అందులో రైతులకు సబ్సిడీ 1674 రూపాయల కాగా రైతు చెల్లించవలసిన రూ 1116 రూ చెల్లించి కావలసిన రైతులు మీ పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డు తీసుకొని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. 30 కేజీలు బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుందని, అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి నాగార్జున కోరారు.

## మానవత్వం చాటుకున్న కైలాసం

**సూర్య-పెద్దపల్లి టౌన్**



మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థపాకులు బొంకూరి కైలాసం మానవత్వం చాటుకున్నారు. అర్ధ రాత్రి చంద్రాపూర్ నుండి పెద్దపల్లి వస్తున్న బస్ లో రామకృష్ణపూర్ కి చెందిన నాగుల్లమల్యాల రోహిత్ కు చెందిన దాదాపు 1,30,000 ఖరీదు గల లాప్టాప్ బస్సు లో మరిచిపోగ అతని వివరాలు తెలుసుకొని రోహిత్ కి పెద్దపల్లి రైల్వేస్టేషన్ లో అప్పగించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో ప్రగతి ఉన్నత పాఠశాల 2001-2002 సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సమక్షంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. 23 సంవత్సరాల తర్వాత పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఒకరినొకరు కలుసుకొని వారి వారి యోగక్షేమాలు తెలుసుకొని మరియు వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి మరియు మిరియాల రాజిరెడ్డి, దేవేందర్ రెడ్డి, నాగరాజకుమారి మరియు నిర్వాహకులు మహేష్, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, కిరణ్, పవిత్ర, సునీత, స్వప్న, అఫ్రోజ్, భాను తదితరులు పాల్గొన్నారు.


ప్రతి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రాజన్న సిరిసిల్ల
సోమవారం 20 మే 2024



# మానసిక స్థితి బాగాలేని కూతురు హత్య

- తల్లిదండ్రుల అరెస్టు చేసిన పోలీసులు
- వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



మానసిక స్థితి బాగా లేక కుటుంబ సభ్యులను ఇబ్బంది పెడుతుండడంతో పాటు చుట్టుపక్కల వారితో కూడా గొడవ పడుతున్న కూతురిని హత్య చేసిన ఉదంతం రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటుచేసుకుంది. అనుమానాస్పద మృతిని ఛేదించి తల్లిదండ్రులే తమ కూతురిని హత్య చేసినట్టు తెల్చారు రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు. ఆదివారం సిరిసిల్లలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్ హత్య వివరాలను వెల్లడించారు. తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన చెప్యాల యెల్లవ్వ , నరసయ్య ల కుమార్తె ప్రియాంక ఈ నెల 14 వ తేదీన మృతిచెందగా, గ్రామస్తులు ఆమె మృతి పై అనుమానాలు వ్యక్తం చేశారు. నేరెళ్ల గ్రామ సెక్రెటరీ రాజు తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో ప్రియాంక మృతి పై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపిన వివరాల ప్రకారం కూలీ పనులు చేసుకొని జీవించే చెప్యాల నరసయ్య దంపతుల కూతురు ప్రియాంక గత ఏడు సంవత్సరాలుగా తీవ్ర మానసిక వ్యాధితో బాధపడుతోంది. కూతురు వ్యాధిని నయం చేసేందుకు నరసయ్య దంపతులు ఆసుపత్రులు దేవాలయాలతో పాటు పలువురు బాబాల వద్దకు కూడా తిరిగి పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు చేశారు. వ్యాధి కొంతవరకు నయం కావడంతో 2020 వ సంవత్సరంలో కరీంనగర్ కు చెందిన పృథ్వి అనే యువకుడితో తమ కూతురు ప్రియాంకకు వివాహం కూడా జరిపించారు. పృథ్వి ప్రియాంక దంపతులకు 13 నెలల బాబు కూడా ఉన్నాడు. అయితే ఇటీవల ప్రియాంకకు మానసిక వ్యాధి తిరగబెట్టడంతో ఆమె ఇంట్లో వాళ్లతో పాటు చుట్టుపక్కల వారిని కూడా దూషిస్తూ ఇబ్బందులు పెట్టడం ప్రారంభించింది. తన సొంత కుమారుడు 13 నెలల బాబును కూడా తీవ్రంగా కొట్టడం చేసింది. ఈ నేపథ్యంలో అల్లుడు పిలుపుమేరకు చెప్యాల నరసయ్య, ఎల్లవ్వ దంపతులు కరీంనగర్ వెళ్లి తమ కూతురును ఆసుపత్రులకు చూపిస్తామంటూ తమ సొంత గ్రామం నేరేళ్లకు తీసుకువచ్చారు. జిల్లాలోని బుగ్గ రామేశ్వర స్వామి దేవాలయంలో మూడు రోజులపాటు ప్రియాంకను ఉంచినప్పటికీ ఆమెకు వ్యాధి నయం కాకపోగా మరింత ఎక్కువ కావడంతో ప్రియాంక తల్లిదండ్రులు విసుగు చెందారు. ఎంత డబ్బు ఖర్చుపెట్టినప్పటికీ ప్రియాంక మానసిక వ్యాధి నయం కాకపోవడంతో వారు తీవ్ర ఆవేదనకు, కోపానికి గురయ్యారు. ఈ కోవలోనే గత మంగళవారం అర్ధరాత్రి తమ కూతుర్ని ఇంట్లోనే ఉరివేసి హత్య చేసి, సాధారణ మరణంగా చిత్రించేందుకు ప్రయత్నించారు. గ్రామస్తులకు అనుమానం రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకొని హత్యోదంతాన్ని ఛేదించారని ఎస్పీ వెల్లడించారు. సొంత కూతురును హత్య చేసిన కేసులో తల్లిదండ్రులు చెప్యాల నరసయ్య, ఎల్లమ్మ దంపతులను అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. ప్రజలు మూఢనమ్మకాలు పేరుతో బాబాల ను, మంత్రగాళ్లను సంప్రదించకుండా, వైద్యులను మాత్రమే సంప్రదించవలసి ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. అవగాహన రాహిత్యంతో దొంగ బాబాలని సంప్రదించి మోసపోవద్దని, అవగాహన లేకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో సిరిసిల్ల రూరల్ ఇంచార్జ్, ఎల్లారెడ్డిపేట్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ సుధాకర్ పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి..

- మండల బిజెపి నాయకులు డిమాండ్..

**సూర్య బోయినపల్లి.02.**



భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోయిన్పల్లి మండలం లో ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్లు వెంటనే కొనుగోలు పూర్తి చేయాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెంటనే 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తాను అని చెప్పడం జరిగింది, వడ్లకు క్వింటల్ కు 500 బోనస్ ఇస్తానని చెప్పడం జరిగినది, రైతులకు కౌలు రైతులకు ఇస్తానన్న 15000/- రైతు భరోసా కూడా వెంటనే అమలు చేయాలని బిజెపి పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే భారతీయ జనతా పార్టీ పార్టీ బోయిన్ పెల్లి మండల శాఖ తరపున రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు ,కిషన్ మోర్చా మండల అధ్యక్షులు అమిరిశెట్టి గంగయ్య దళిత మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బొంగోని అశోక్ గౌడ్, బిజెపి నాయకులు అన్నేమల్ల మోహన్ బాబు, బోటుకు తిరుపతి, కళ్యాణం అనిల్ పాల్గొన్నారు.

## పాలకులకు దిక్సూచి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం

-సిపిఎం జిల్లా కార్యదర్శి కార్యదర్శి ముశం రమేశ్

**సూర్య రాజన్న సిరిసిల్ల**




స్వాతంత్ర సమరయోధులు , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులు , దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత ,నిరాడంబర నాయకుడు, అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటితరం పాలకులకు దిక్సూచి వంటిదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముశం రమేష్ అన్నారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముషం రమేష్ మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో పుట్టి కూడా చిన్ననాటి నుండే అంటరానితనం , కుల వివక్ష , అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఎంతోమందికి ఆదర్శప్రాయం అని కొనియాడారు. సమాజంలో అసమానతలను తొలగించాలన్న తలంపుతో తనకు వచ్చిన భూమిని పేద ప్రజలకు పంచిపెట్టారని, అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలంటే పిల్లలను కూడా కనవద్దని నిర్ణయం తీసుకున్న గొప్ప త్యాగ మూర్తని ఆయన పేర్కొన్నారు. కార్మికులు , రైతులు , వ్యవసాయ కూలీలు , పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసిన పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా ప్రతినిధిగా పలు పర్యాయాలు ఎన్నికయి మొట్టమొదటి పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారని, అసెంబ్లీకి , పార్లమెంటుకు కూడా సైకిల్ పైన వెళ్లిన గొప్ప నిరాడంబర నాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సూరం పద్మ ,అన్నల్దాస్ గణేష్, నక్క దేవదాస్ ,ఎలిగేటి రాజశేఖర్,బెజిగం, వద్నాల వీరేశం, సురేష్, బింగి సంపత్, సర్గం శేఖర్, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ బ్యాంక్ ఎన్నికలపై బిజెపి ఎలక్షన్ కమిటీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికల నేపథ్యంలో బిజెపి సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎలక్షన్ కమిటీని నియమించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకునేందుకు వీలుగా ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అధ్యక్షతన సిరిసిల్ల కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఎలక్షన్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 11 మందితో కూడిన ఎలక్షన్ కమిటీని ప్రకటించారు. బిజెపి నాయకులు రెడ్డబోయిన గోపి, ఆడెపు రవీందర్,నాగుల శ్రీనివాస్, శీలం రాజు, గూడూరి భాస్కర్, బోల్లం నాగరాజు, పత్తిపాక సురేష్,దమాల శ్రీకాంత్,బార్కం లక్ష్మి,అన్నల్దాస్ వేణు తదితరులను కమిటీలో నియమించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, పార్లమెంట్ జైంట్ కన్వీనర్ ఆడెపు రవీందర్, కౌన్సిలర్ గూడూరి భాస్కర్, బోల్లం నాగరాజు, గజబింకర్ చందు, దుమాల శ్రీకాంత్,బర్కం నవీన్ యాదవ్,ఎర్రం విజయ్, ఎనగంటి నరేష్,గాజుల సదానందం,తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సులో డాక్టర్ చిటికెన

**సూర్య సిరిసిల్ల టౌన్**



శాంతి,నిరాయుధీకరణ,పర్యావరణ పరిరక్షణ అంశంగా క్యుషు విశ్వవిద్యాలయం జపాన్ నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు తెలంగాణ రాష్ట్రం సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన పలు జాతీయ,అంతర్జాతీయ అవార్డుల గ్రహీత ప్రముఖ రచయిత,వి మర్శకులు ఇంటర్నేషనల్ బెనెవోలెంట్ రీసెర్చ్ ఫోరం సభ్యులు డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ క్యూషు విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డాక్టర్ మాసాహిగో నుండి ఆహ్వానం అందుకున్నారు. ఆదివారం భారతీయ కాలమానం మధ్యాహ్నం నుండి అంతర్జాలంలో ప్రపంచవ్యాప్తంగా వీడియో విజువల్ గా కొనసాగిన ఇట్టి కార్యక్రమంలో డా.చిటికెన కిరణ్ కుమార్ హాజరు అయ్యారు. 1945 సంవత్సరంలో నాగసాకి అణుబాంబు దాడిలో కోల్పోయిన ప్రాణ నష్టాన్ని,హృదయ విదారకమైనటువంటి సంఘటనలు చూపుతూ వెబినార్ కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చిటికెన కిరణ్ కుమార్ కు నిర్వాహకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గతంలో దక్షిణ కొరియా సియోల్ కు చెందిన హెవెన్లీ కల్చర్ అండ్ వరల్డ్ పీస్ రిస్టోరేషన్ ఆఫ్ లైట్ సంస్థ వారు నిర్వహించిన ప్రపంచ శాంతి శిఖరాగ్ర సదస్సులలో రెండు సార్లు చిటికెన పాల్గొన్నారు. వివిధ దేశాల నుండి విద్యావేత్తలు,సంస్థ ప్రతినిధులు,ప్రముఖులు హాజరయ్యారు.

## విలాసాగర్ శ్రీకృష్ణ కురుమ యాదవ సంఘం

- నూతన కమిటీ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామ శ్రీకృష్ణ కురుమ యాదవ సంఘం నూతన కమిటీని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీలో అధ్యక్షుడిగా ఒల్లెం కొమురయ్య,ఉపాధ్యక్షులుగా ఏనుగుల కొమురయ్య,కోశాధికారిగా ఏనుగుల ప్రశాంత్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా మ్యాకల మహేష్,సంయుక్త కార్యదర్శిగా సంబ మహేష్,సలహాదారులుగా ఏనుగుల కనకయ్య,గొట్ల కనకయ్య,బొప్పెన రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యులందరికీ సంఘ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా

**-నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్**
**-పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు**

**సూర్య-గోదావరిఖని:**



ధనార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం తీరా అవి సరైన దిగుబడి రాక రైతులు పెద్ద సంఖ్యలో నష్టపోతుండడంతో నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. రైతులు నకిలీ, కల్తీ విత్తన ముఠాల బారిన పడకుండా మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా నకిలీ, కల్తీ విత్తనాలు స్మగ్లింగ్ చేసే వారి వివరాలను సేకరించడం జరుగుతుందని, డీజీపీ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు మరింత అప్రమత్తతో నకిలీ విత్తన అక్రమార్కులపై ఉక్కు పాదం మోపడం జరుగుతుందని పేర్కొన్నారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుందని, వారిని అరికట్టడం లో భాగంగా వ్యవసాయశాఖ, టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి రామగుండం పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి అనుమానం వచ్చిన ప్రాంతాలపై దాడులు చేయడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మిక తనిఖీలు, అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే సేకరించి పరీక్షలకు పంపించడం, రవాణా వాహనాలను కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని చెప్పారు. లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేసే వారిపై, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని ఆదేశాల జారీ చేయడం జరిగిందని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణా జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడం, మొబైల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడంతోపాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు ఇన్ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేయడం జరిగిందని పేర్కొన్నారు. నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు కు జాబితా కూడా సిద్ధం చేయడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు.

# 'ట్రావెల్ బ్యాన్' బాధితుడికి అండగా నిలిచిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**దుబాయిలో మోసగాళ్ళ ఉచ్చులో చిక్కిన జగిత్యాల వాసి**

**సూర్య జగిత్యాల**



ఉపాధికోసం దుబాయి వెళ్లిన జగిత్యాలకు చెందిన రాజేష్ అనే వ్యక్తి అక్కడి బ్యాంక్ మోసాలకు పాల్పడే ముఠా ఉచ్చులో చిక్కి పోలీసులు స్వంత గ్రామానికి రాకుండా (ట్రావెల్ బ్యాన్) ప్రయాణ నిషేధం విధించగా కుటుంబం ఆందోళన చెందుతోంది. ఈ విషయాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి ఎలాగైనా రక్షించాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు. ఈ విషయాన్ని జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి కార్యాలయం (సిఎంఓ) దృష్టికి తీసుకెళ్లారు. అలాగే తగిన సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా దుబాయిలోని ఇండియన్ కాన్సులేట్, ఢిల్లీలో గల విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యాలయానికి ఈనెల18 న వైర్ లెస్ మెస్సేజ్ పంపించి రాజేష్ కుటుంబానికి జీవన్ రెడ్డి అండగా నిలిచారు. కుటుంబ సభ్యులకథనం ప్రకారం జగిత్యాల పట్టణం కటికెవాడకు చెందిన గొల్లపెల్లి రాజేష్ (39) అనే యువకుడు బతుకుదెరువు కోసం గత డిసెంబర్ లో ఆజాద్ వీసాపై దుబాయికి వెళ్ళాడు. ఎంప్లాయిమెంట్ వీసా ఉన్నప్పటికీ, సరైన ఉద్యోగం లేక ఉద్యోగ ప్రయత్నాల్లో ఉండగా ఒక ముఠా మోసపూరిత మాటలు నమ్మి అక్కడ కేసులో ఇరుక్కుపోయారని తెలిపారు. బ్యాంకుల ద్వారా అప్పు తీసుకుని ఏదైనా బిజినెస్ చేయొచ్చని ఒక ముఠా రాజేష్ ను నమ్మించి అతనితో 6 బ్యాంకుల్లో ఖాతాలను తీయించి డెబిట్ కార్డులు, చెక్ బుక్కులు తీసుకున్నారని తెలిపారు. అయితే రాజేష్ బ్యాంకు ఖాతాలు అనుమానాస్పదంగా ఉన్నాయని దర్యాప్తు కోసం దుబాయిలోని ఆల్ బరసహ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు పూర్తయ్యేవరకు దుబాయి దాటి వెళ్లకుండా రాజేష్ పై 'ట్రావెల్ బ్యాన్' (ప్రయాణ నిషేధం) విధించారని కుటుంబ సభ్యులు వివరించారు. దుబాయిలో బ్యాంకు మోసాల ముఠా ఉచ్చులో చిక్కిన రాజేష్ ను రక్షించాలని అతని కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి తమ గోడు వెళ్లబోసుకోగా కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇస్తూనే రక్షించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నారు.

# నా గెలుపులో గల్ఫ్ కార్మిక కుటుంబాల ఓట్లే కీలకం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్**
**- మృతి చెందిన గల్ఫ్ కార్మికుని భౌతికకాయం తీసికురావడానికి కృషి చేస్తున్న ఆది**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దుబాయి పర్యటనలో భాగంగా శనివారం అక్కడ అల్ఐన ప్రాంతంలో ఉంటున్న వేములవాడ నియోజకవర్గానికి చెందిన గల్ఫ్ కార్మికులను కలిసి,ఆప్యాయంగా పలుకరించి,వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో వేములవాడ నియోజకవర్గ గల్ఫ్ కార్మికుల కుటుంబాల ఓట్లే నా గెలుపులో కీలకపాత్ర పోషించాయని,అలాంటి గల్ఫ్ కార్మిక బిడ్డలకు కృతజ్ఞత తెలియజేయాలనే దుబాయి పర్యటనకు రావడం జరిగిందని అన్నారు.అనంతరం అదే ప్రాతంలో విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు మృతి చెందిన జగిత్యాల జిల్లా,భీమారం మండలంలోని మోత్కురావుపేట్ గ్రామానికి చెందిన గణేష్ భూమల్ల (25) పని చేసిన కంపనీ కి వెళ్లి క్యాంప్ బాస్ విజయ్ ని కలిసి గణేష్ అకాల మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.సదరు మృతుడి గది కి వెళ్ళి అతని బెడ్ చూసి బాధతో ఎంతో కలత చెందారు.అనంతరం క్యాంప్ బాస్ విజయ్ ని తీసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్ కి వెళ్లి రిపోర్ట్ త్వరగా ఇప్పించాలని అధికారులను కోరారు.ఈ కేసులో విశేష కృషి చేస్తున్న గ్వాక్ యూఏఈ ఉపాధ్యక్షుడు కోరెపు మల్లేష్,విజయ్ ని,కంపనీ హెచ్.ఆర్. టీమ్ తో యధావిధిగా సంప్రదింపులు చేసి త్వరగా మృతుని స్వగ్రామానికి పార్థీవదేహాన్ని పంపే ఏర్పాట్లు చేయాలని కోరారు.దుబాయ్ నుండి దాదాపు 200 కిలోమీటర్లు ప్రయాణం చేసి స్వయంగా పరిస్థితిని తెలుసుకొని,శవం త్వరగా ఇంటికి వస్తుంది,మీరు అధైర్య పడవద్దని మృతుడు గణేష్ కుటుంబ సభ్యులకు ఆది శ్రీనివాస్ వీడియో కాల్ చేసి ధైర్యం చెప్పారు.కార్యక్రమంలో గ్వాక్ యూఏఈ అధ్యక్షులు కటుకం రవి, రుద్రంగి మండల అధ్యక్షుడు బొల్లి కుమార్,మోతె బాబు, నరేష్ బుక,గగన్ ఆకుల,రాజు తదితరులు ఉన్నారు.

## వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి

**- సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు**
**- రుద్రవరం సింగిల్విండో చైర్మన్ : రేగులపాటి కృష్ణదేవ్ రావు**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం సింగిల్విండో పరిధిలో ఉన్న వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో శనివారం రోజుతో రైతుల వద్ద ఉన్న చివరి గింజతో సహా సంపూర్ణంగా కొనుగోలు చేయడం జరిగిందని,కొనుగోలు ప్రక్రియకు సహకరించిన రుద్రవరం సింగిల్విండో డైరెక్టర్లు,ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు,ధాన్యం మిల్లు యజమానులు,లారీ యజమానులు,కీలకపాత్ర పోషించిన హమాలీ కార్మికుల కు ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రుద్రవరం సింగిల్విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవ్ రావు తెలిపారు.

## అంతర్జాతీయ సదస్సుకు అధ్యాపకుడు మల్లయ్య

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల హైదరాబాద్‌లో డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ సార్వత్రిక విశ్వవిద్యా లయంలో జరిగిన అంతర్జాతీయ సదస్సుకు హుజురాబాద్ పట్టణా నికి చెందిన అధ్యాపకుడు లింగబత్తిని మల్ల య్య పాల్గొని ప్రసంగించడమే కాకుండా పరిశో దాత్మక వ్యాసాన్ని సమర్పించారు. హుజురాబా ద్ పట్టణానికి లింగబత్తిని మల్లయ్య వివిధ ఇంటర్, డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్, జర్నలిజం లలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఈనెల 17, 18వ తేదీలలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో ప్రొఫెసర్ పల్లవి నేతృత్వంలో అంతర్జాతీయ సదస్సు జరగగా రాష్ట్రంలోని 200 మందికి ఆహ్వానం రాగా అందులో మల్లయ్యకు ఆహ్వానం అందడంతో సదస్సులో పాల్గొనడమే కాకుండా ప్రభుత్వ రంగ, ప్రైవేటు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సామాజిక సేవపై పరిశోదాత్మక వ్యాసాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్. లింబాద్రి, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ సీతారామ రావు, రిజిస్టర్ ఏబీఎన్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ పుష్ప చక్రపాణి, డీన్ వడ్డానం శ్రీనివాస్, ఉస్మానియా ప్రొఫెసర్ పార్థసారథి, సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటేశం, నాక్ మాజీ డైరెక్టర్ ఎస్వి ప్రసాద్, చౌదరి దేవీలాల్, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ అజ్మీర సింగ్ మాలిక్, కలకత్తా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ దీపాంకర్ సిన్హా తో పాటు దేశ విదేశాల నుండి వైస్ ఛాన్స్ లర్లు, ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. ఎల్బీ మల్లయ్య సదస్సులో పాల్గొనడం పట్ల పలువురు మేధావులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఆ మిత్రులు 25 ఏళ్ల తర్వాత ఒక్క చోట చేరారు. బాల్య స్మృతులను నెమరేసుకొని చిన్న పిల్లల సరదాగా గడిపారు. కొత్తపల్లి (హెచ్) జడ్పీ ఉన్నత పాఠశాల (బాలురు) 1998-99 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం వివిఆర్ గార్డెన్స్ లో సుమారు 60 మందికి పైగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అప్పటి గురువులు ప్రేమ్ కుమార్, కిషన్ రావు, లక్ష్మణ్, స్వామి రెడ్డి, పీఈటీ మల్లారెడ్డి ని ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. 25 ఏళ్ళు గడిచినా తమను గుర్తించుకొని ఆహ్వానించడం మర్చిపోలేనిదని సంతోషం వ్యక్తం చేశారు. మీరంతా ఉన్నత స్థాయికి ఎదిగడం చాలా గొప్ప విషయమై చెప్పారు. ఇకముందు కూడా ఇలాగే మళ్లీమళ్లీ కలవాలని సూచించారు. అనంతరం అప్పటి విద్యార్థులంతా ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకున్నారు. అందరూ కలిసి ఆటపాటలతో సరదాగా గడిపారు. అనంతరం గురువులతో కలిసి భోజనాలు చేశారు.

## అన్నదాతలు ఆందోళన చెందవద్దు

**సూర్య, హుజురాబాద్**

అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యం తో ఇబ్బందులు పడతామని భావిస్తున్న రైతులు ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు మిడిదొడ్డి రాజు అన్నారు. ఆయన ఆదివారం మాట్లాడుతూ అకాల వర్షంతో తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కలెక్టర్ కు లేఖ రాశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల కష్టాన్ని, ఇబ్బందులను, బాధలను చూసి పరిష్కరించడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లేఖ రాశారని, రైతుల పక్షపాతి కాంగ్రెస్ అని ఆయన అన్నారు.

# దేశంలో కుల వ్యవస్థను గట్టిగా వ్యతిరేకించిన వ్యక్తి

**- కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి..**

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి మండల కేంద్రంలో మండల సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి.. ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం పండ్ల పంపిణీ చేశారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లాలో మే 1, 1913లో జన్మించడం జరిగింది., అలాగే తన మరణం మే 19, 1985లో మరణించడం జరిగింది. ప్రముఖ కమ్యూనిస్టు సిపిఎం పార్టీ వ్యవస్థాపక నిర్మాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర సమరయోధుడు, కమ్యూనిస్టు గాంధీగా పేరుగాంచిన సుందరయ్య తెలుగు నాటక కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. ఈ దేశంలో కుల వ్యవస్థను గట్టిగా వ్యతిరేకించిన వ్యక్తి. అసలు పేరు పుచ్చలపల్లి సుందర రామిరెడ్డి. కానీ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతంలో భాగంగా పెద్ద భూస్వామి అగ్రకులంలో పుట్టిన కూడా సాధారణంగా, నిరాడంబరంగా సిద్ధాంతంలో భాగంగా తన పేరులో ఉన్న చివరి రెడ్డి అనే పదాన్ని తీసేసి సాధారణంగా పుచ్చలపల్లి సుందరయ్య గా మార్చుకొని, నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పని చేసి ప్రజలకు ఎంతో దగ్గరగా ఉంటూ సేవలందించి తన వారసత్వంగా వచ్చిన భూమి దాదాపు 100 ఎకరాల పై చీలుకు భూమిని అట్టడుగు వర్గాల ప్రజలకు దానం చేసి న మహానీయుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందర్రామయ్య, అలాగే వైవాహిక జీవితంలో పెళ్లి చేసుకొని భార్యను ఒప్పించి మనకు పిల్లలు వద్దు అని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకొని సమాజ సేవలో భాగంగా మనకు పిల్లలు వద్దు అని భార్యని ఒప్పించి ఈ దేశంలో ఉన్న అట్టడుగు వర్గాల పిల్లలే మన పిల్లలుగా భావించి నా మహోన్నత మానవతవాది వ్యక్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారు. అలాగే ప్రజా సమస్యలపై ఎమ్మెల్యేగా చేసిన ఎంపీగా చేసిన ఒక సాదాసీదా వ్యక్తుల సైకిల్ మీదనే పార్లమెంటుకు వెళుతూ ప్రజా సమస్యలపై పార్లమెంటులో తన గొంతును వినిపించిన అఖండ యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య .

ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, రైతు సంఘం అధ్యక్షులు రామంచఅశోక్, హమాలి సంఘం అధ్యక్షులు నీలోజుపల్లి శంకర్, బోయినపల్లి హమాలి సంఘం అధ్యక్షులు లచ్చన్న, భవన నిర్మాణ రంగం అధ్యక్షులు ఎడపల్లి బాబు, రాజలింగం, గ్రామపంచాయతీ కార్మికులు, అమాలి కార్మికులు పొత్తూరి నరసయ్య, దేవయ్య పాల్గొన్నారు.

# రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- బిజెపి జిల్లా కార్యదర్శి కరుణాకర్**

**సూర్య, హుజురాబాద్**



ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి రైతులకు అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని నట్టేట ముంచిందని బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అన్ని రకాల వరి పంటలు పండించే రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు కేవలం సన్న రకానికి ఇస్తామని చెప్పడం దారుణం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దొడ్డు రకం వడ్లు పండించే రైతులు ఎక్కువ అని, సన్నరకం వరి ధాన్యం పండించే రైతులు చాలా తక్కువ అని, కేవలం సన్న రకానికి మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేసినట్లేనని అన్నారు. ఏరు దాటకముందు ఓడ మల్లన్న..... ఏరు దాటాక బోడ మల్లన్న అన్న రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఉందని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో జాప్యం చేయడం వలన రైతుల పంట కల్లాల వద్దే మొలకెత్తే పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తడిసిన, నాణ్యత లేని ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేసి రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని ఆయన అన్నారు. మరో వారం రోజుల్లో రైతులు వానకాలం పంటకు సిద్ధమవుతున్న నేపథ్యంలో రైతులకు ఎకరానికి 7500 రూపాయలు రైతుబంధు వేసి పెట్టుబడి సాయం అందించడం ద్వారా వారు పొలాలు దున్నుటకు, ఎరువులు కొనుగోలుకు ఉపయోగపడుతుందని అన్నారు. వెంటనే పెట్టుబడి సాయం అందించాలని, కాంగ్రెస్ ఆరు గారంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చి రైతులకు సంబంధించి ఎటువంటి గ్యారెంటీ అమలు చేయలేదని అన్నారు. బోనస్ ఎకరానికి 14,000 ఇవ్వలేదు, కౌలు రైతుకు పెట్టుబడి సాయం అందించలేదని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా కేవలం గ్యాస్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అరకొరగా అమలు చేసి మహిళల అకౌంట్ లో 2500 వేసే విషయాన్ని తుంగలో తొక్కిందని, యువ వికాసం పేరుతో నిరుద్యోగులకు డిపాజిట్ చేయలేదని, స్కిల్ డెవలప్ మెంట్ ఏర్పాటు చేయలేదని, చేయూత పథకం ద్వారా వృద్ధులకు, వితంతు మహిళలకు, వికలాంగులకు పెన్షన్ ఇప్పటి వరకు 4000 రూపాయలు పెంచే ఆలోచన చేయలేదని, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన జాగా లేని నిరుపేదలకు భూమి ఇవ్వడం, భూమి ఉన్న వారికి ఐదు లక్షలు ఇల్లు నిర్మించుకోవడానికి సహాయం చేయలేదని అన్నారు. రైతులకు ఇచ్చిన వాగ్దానాల అమలు చేసిన తర్వాతనే పంచాయతీ ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం వెళ్లాలని, లేకపోతే ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు.

# వేములవాడలో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలి

**- కరీంనగర్-తిరుపతి ప్రతిరోజు రైలు సర్వీస్ నడిపించాలి**

**- దక్షిణ మధ్య రైల్వే అధికారులను కోరిన డీసీసీ ఉపాధ్యక్షులు : సంగ స్వామి యాదవ్**

**- సానుకూలంగా స్పందించిన రైల్వే అధికారులు**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారు కొలువై ఉన్న వేములవాడ పట్టణానికి నిత్యం లక్షలాది మంది భక్తులు తరలివస్తారని,వీరితో పాటు వేములవాడ పరిసర ప్రాంతాల నుండి నిత్యం వేలాది మంది భక్తులు వారణాసి,తిరుపతి, షిర్డీ వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్తారని, వీరికి తోడు వేలాది సంఖ్యలో ప్రయాణీకులు నిత్యం ముంబయి,భీవండీ, సూరత్,ఢిల్లీ వంటి మహా నగరాలకు ప్రయాణాలు చేస్తుంటారని ఈ క్రమంలో ప్రయాణీకుల సౌకర్యార్థం కరీంనగర్ లో ఉన్నట్లుగా వేములవాడలోనూ రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్ రైల్వే అధికారులను కోరారు.ఆదివారం వేములవాడ పర్యటనకు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మేనేజర్(కమర్షియల్) బస్వరాజు కు వినతిపత్రం అందజేశారు. వేములవాడ నుండి సుదూర ప్రాంతాలకు వెళ్లే భక్తులు,రైల్వే ప్రయాణీకులకు రిజర్వేషన్ సదుపాయం అందుబాటులో లేక సమయానికి టిక్కెట్లు దొరకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొన్ని సందర్భాల్లో ప్రయాణాలను వాయిదా వేసుకుంటున్నారని, అదే వేములవాడలో రిజర్వేషన్ సదుపాయం కల్పిస్తే ఇక్కడి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని లేఖలో పేర్కొన్నారు. అలాగే కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల నుండి నిత్యం వేలాది సంఖ్యలో వెంకన్న భక్తులు తిరుమల తిరుపతికి వెళ్తుంటారని,ఈ నేపథ్యంలో కరీంనగర్ నుండి వారానికి రెండుసార్లు మాత్రమే రైల్ సర్వీస్ అందుబాటులో ఉంటుందని,దీంతో బెర్త్ లు దొరక్క భక్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజూ తిరుపతికి రైల్ సర్వీస్ నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా తన అభ్యర్థనపై రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారని, సదరు విషయాలను పరిశీలించి ప్రయాణీకుల సౌకర్యార్థం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు స్వామి యాదవ్ తెలిపారు.

# 'ఖని' కళాకారుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య-గోదావరిఖని:**



ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని లక్ష్మీప్రసన్న ఏసి ఫంక్షన్ హాల్ లో రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి కళాకారుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఇందులో పాల్గొన్న కళాకారులు తమ అనుభవాలను పంచుకోవడం కనిపించింది. ప్రజానాట్యమండలి, అరుణోదయ, కళా సంఘాల సమైక్య, సింగరేణి కళాకారుల ఐక్యవేదిక, సారధి సంఘాలకు చెందిన పాత తరం, కొత్త తరం కళాకారుల సమ్మేళనం ఒక సంరంభమైంది, సంబరమైంది. ఇప్టా జాతీయ సమితి నాయకులు కే స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దెల దినేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కళాకారులు మాట్లాడుతూ గోదావరిఖని గనులకు నిలయమైనట్లే కళలకు పుట్టినిల్లు అని ఉద్ఘాటించారు. కార్మిక కళా సమితి లిటిల్ ఆర్ట్స్ థియేటర్స్, ప్రజా నాట్యమండలి, నవోదయ మిత్ర, కళా మండలి, కృషి కల్చరల్ ఆర్ట్స్, సిరిమువ్వ, అరుణోదయ, మొదలగు సింగరేణి కళాకారులు నల్ల వజ్రాలుగా కళారంగాన్ని సుసంపన్నం చేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారులే పాటలు పాడి అందర్నీ ముందంజలో ఉండి జనాన్ని చైతన్యపరిచి ఉద్యమానికి ఊపిరి లూదరని ప్రశంసించారు. ఇంకా ఈ సన్మానంలో దయా నర్సింగ్, డాక్టర్ రంగ జ్యోతి,ఈ.పద్మ. అప్పాల పోచం, సామల రాజన్న, డి.శంకర్. జక్కని శ్రీలత, అసాల రామ, రెవల్లి గీత, కొప్పుల రాజనర్సు, చీకటి అంజన్న, కాశిపాక రాజమౌళి, జనగామ రాజనర్సు, ఉయ్యాల సతీష్ కుమార్, పి.శంకర్, సయ్యద్ హమీద్, పొన్నగంటి రాజనర్సు, ఇనుముల రాజమౌళి, పానుగంటి రవి, మోహన్, రాజయ్య, మేదరి శ్రీనివాస్, కొమ్మ చందు యాదవ్, ఆరెపల్లి మానస్ కుమార్, గంగారపు ప్రసాద్, రాజేందర్, రేణిగుంట్ల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే సింగిల్విండో భవనం అందుబాటులోకి

**- రుద్రవరం సింగిల్విండో చైర్మన్ : రేగులపాటి కృష్ణదేవ్ రావు**

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో నిర్మిస్తున్న సింగిల్విండో భవనం త్వరలోనే అందుబాటులోకి రానుందని రుద్రవరం సింగిల్విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవ్ రావు శనివారం వెల్లడించారు.

# వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి..

**- మండల బిజెపి నాయకులు డిమాండ్..**

**సూర్య బోయినపల్లి..02..**

భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోయిన్పల్లి మండలం లో ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్లు వెంటనే కొనుగోలు పూర్తి చేయాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వెంటనే 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తాను అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి చొప్పదండి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఉదారి నరసింహ చారి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లి పరశురాములు ,కిషన్ మోర్చా మండల అధ్యక్షులు అమిరిశెట్టి గంగయ్య దళిత మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బొంగోని అశోక్ గౌడ్, బిజెపి నాయకులు అన్నేమల్ల మోహన్ బాబు, బోటుకు తిరుపతి, కళ్యాణం అనిల్ పాల్గొన్నారు.